WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

10-2-2025





08

## గురుకులంలో ఫుడ్ పాయిజన్ కలకలం

- విద్యార్థిని అస్వస్థత - అధికారుల ఉదాసీనతపై విమర్శలు
- ప్రభుత్వ హాస్టళ్లలో భద్రతా లోపాలు
- నాణ్యతపై పెద్ద ప్రశ్నార్థకం హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నదా?



04

## రక్తదాతల త్యాగానికి చిరంజీవి ఘనసత్కారం

- సేవా గుణంతో మెగా అభిమానుల విశ్వాసం
- రక్తదానం చేసిన వారందరికీ ప్రత్యేక గౌరవం
- సమాజసేవలో చిరంజీవి ట్రస్ట్ అపూర్వ కృషి

సేవకు అంకితమైన వారిని గౌరవించడం సమాజ బాధ్యత అని పద్మవిభూషణ్ చిరంజీవి పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారిని సత్కరించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సహాయ నిరహాయ పరిస్థితుల్లో రక్తదానం చేసే ప్రతి ఒక్కరూ నిజమైన మహనీయులని ప్రశంసించారు.



02

## సత్తా చాటండి..!

- ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించాలి.
- స్థానిక సంస్థల ఎన్నికలను చాలెంజిగా తీసుకోండి.
- కష్టపడే కార్యకర్తలకి ఎన్నికల్లో ప్రాధాన్యం.
- పార్టీలో ఉండి క్రమశిక్షణ తప్పితే ఉపేక్షించం.
- స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల.




# రైతుకు నిధుల వర్షం

ఖమ్మం, మహా



- గృహహీనులకు ఆత్మీయ ఆశ్రయం
- అమలులో వ్యూహ మార్పు
- నిధుల తక్షణ జమ -లబ్ధిదారులకు ఊరట
- రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ
- ఇండ్లకు జాబితా ఖరారు
- మండలాల వారీగా సమగ్ర కార్యాచరణ
- ప్రజా సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా ప్రభుత్వం

04

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు ముఖ్య ప్రజా సంక్షేమ పథకాలకు సంబంధించి అమలు వ్యూహంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. తొలుత ఒక్కొక్క గ్రామంలో ఈ నాలుగు పథకాలను అమలు చేయాలనే ప్రణాళిక అనుకున్న విధంగా సాఫల్యం సాధించలేకపోవడంతో, సులభతరమైన పథకాలను ముందుగా అమలు చేసి, మిగతావాటిని దశల వారీగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# సత్తా చాటండి..!

## ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించాలి

- స్థానిక సంస్థల ఎన్నికలను చాలెంజిగా తీసుకోండి
- కష్టపడే కార్యకర్తలకి ఎన్నికల్లో ప్రాధాన్యం
- పార్టీలో ఉండి క్రమశిక్షణ తప్పితే ఉపేక్షించం
- స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల



**ఖమ్మం , ఫిబ్రవరి 9 , మహా:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండగా, ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహ రచనలో నిమగ్నమయ్యాయి. ప్రజల మద్దతు పొందే అభ్యర్థుల ఎంపిక, పార్టీ నిబద్ధత, అభివృద్ధి ధ్యేయంగా శ్రేణులను సమీకరించడం కీలకంగా మారింది. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలం పెంచుకునేందుకు సమర్థవంతమైన ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఈ ఎన్నికల ద్వారా పార్టీ బలోపేతానికి కొత్త ఒరవడి అందించాలన్న సంకల్పంతో నాయకత్వం ముందుకు సాగుతోంది. గెలుపును లక్ష్యంగా పెట్టుకుని కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్టీకి నమ్మకంగా పనిచేసినవారికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఉత్సాహభరితంగా సాగింది. కార్యకర్తల అంకితభావాన్ని మెచ్చుకుంటూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభివృద్ధిని పునరుద్ధరించే దిశగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని స్పష్టం చేశారు.

### ప్రజల మద్దతున్నవారికే అవకాశం

పార్టీ బలోపేతానికి, ప్రజల విశ్వాసానికి విలువనిస్తూ అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తుమ్మల స్పష్టం చేశారు. ఎన్నికలలో గెలుపు సాధించే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని, కష్టపడి పార్టీని నిలబెట్టినవారికి గౌరవం దక్కుతుందని వెల్లడించారు.

### క్రమశిక్షణ తప్పిన వారికి ఉపేక్ష లేదు

కాంగ్రెస్ పార్టీకి నమ్మకంగా నిలబడే వారికి మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని మంత్రి తుమ్మల హెచ్చరించారు. పార్టీ నెత్తుటి చెమటతో ఎదిగిందని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను పాటించని వారిని సహించేది లేదని తేల్చిచెప్పారు.

### గ్రామ పంచాయితీల్లో కాంగ్రెస్ దివ్యజ్యోతి

ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని, పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ అభివృద్ధి దిశగా చేపట్టిన కార్యక్రమాలను వివరించాలని తుమ్మల సూచించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

### మున్నేరు వరద గండానికి శాశ్వత పరిష్కారం

ఖమ్మం ప్రజలను ఆందోళనకు గురిచేసే మున్నేరు వరద సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తుందని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. గత పాలకులు ఈ సమస్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసినప్పటికీ, కాంగ్రెస్ పాలనలో దీన్ని పరిష్కరించేందుకు చర్యలు వేగవంతం చేసినట్టు వివరించారు.

### అభివృద్ధి దిశగా ఖమ్మం - కాంగ్రెస్ బలమైన నిర్ణయం

ఖమ్మం జిల్లాను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తోందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచే విధంగా ఖమ్మాన్ని అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# మధిర రైల్వే స్టేషన్‌కు నూతన హొదా

- దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోకి మార్పు
- విజయవాడ డివిజన్ ఆధీనంలో మధిర స్టేషన్
- ప్రయాణికులకు మెరుగైన రైలు సేవలు
- రైలు ప్రయాణ అభివృద్ధికి దారి తీర్చే నిర్ణయం




**మధిర, ఫిబ్రవరి 9, మహా:** తెలంగాణ రైల్వే మార్గంపై ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లాలోని మధిర రైల్వే స్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్ నుండి నూతనంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో చేర్చారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ తాజా ఉత్తర్వుల ప్రకారం, మధిరతో పాటు కొండపల్లి నుండి మోటమర్రి వరకు 64 కిలోమీటర్ల మేర రైల్వే స్టేషన్లు ఈ కొత్త జోన్‌లో భాగమయ్యాయి. ఈ నిర్ణయం ద్వారా ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందుబాటులోకి రానుండటంతో పాటు, రైలు మార్గ అభివృద్ధికి మరింత ఊతం కలిగే అవకాశం కనిపిస్తోంది.

### మధిర స్టేషన్‌కు విజయవాడ ఆధిపత్యం

ఇప్పటి వరకు సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న మధిర రైల్వే స్టేషన్ తాజా మార్పుతో విజయవాడ డివిజన్ అధీనంలోకి మారింది. దీంతో ఈ ప్రాంత ప్రయాణికులకు రైలు ప్రయాణ అనుమతులు, ఫిర్యాదులు, టికెట్ సేవలు వంటి అంశాల కోసం గతంలాగా సికింద్రాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఇకపై అన్ని రైల్వే పనులూ 54 కిలోమీటర్ల దూరంలోని విజయవాడ డీఆర్‌ఎం కార్యాలయ పరిధిలోనే నిర్వహించబడతాయి.

### ప్రయాణీకులకు మరింత చేరువ

ఈ నిర్ణయంతో మధిర రైల్వే స్టేషన్ పరిసర గ్రామాల ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందుతాయి. కొత్త జోన్‌లో చేరడం ద్వారా రైలు స్టేషన్ అభివృద్ధికి మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రైల్వే ఉద్యోగుల విధుల్లో మార్పులు, స్టేషన్ నిర్వహణ మెరుగుపడే అవకాశం ఉండటంతో పాటు, రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.

### రైలు ప్రయాణ అభివృద్ధికి ఊతం

దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో చేరిక ద్వారా ప్రయాణికుల రద్దీ పెరుగుతుందనే అంచనాతో, రైల్వే శాఖ ఇప్పటికే కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రయాణికుల వసతులను మెరుగుపరిచేలా స్టేషన్ ప్రాంగణ విస్తరణ, అదనపు ప్లాట్‌ఫారమ్‌లు, ఆధునికీకరణ పనులపై దృష్టి పెట్టనుంది. కొత్త జోన్ ద్వారా మధిర స్టేషన్ మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు చెబుతున్నారు.

### భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు

ఈ మార్పుతో మధిర రైల్వే స్టేషన్ ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉంది. రైలు విస్తరణ ప్రణాళికల్లో భాగంగా కొత్త రైళ్లు ప్రవేశపెట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం. రైలు ప్రయాణాన్ని మరింత సులభతరం చేసే ఈ నిర్ణయంతో ప్రయాణికులకు వేగవంతమైన సేవలు, అభివృద్ధికి మరిన్ని అవకాశాలు లభించే సూచనలు కనిపిస్తున్నాయి. మధిర రైల్వే స్టేషన్ కొత్త జోన్‌లో చేరడం ద్వారా ప్రయాణికులకు, రైల్వే శాఖకు, ఉద్యోగులకు మరింత లాభదాయకంగా మారనుంది.

## 12 మంది నక్సలైట్లు హతం



**భద్రాచలం , ఫిబ్రవరి 9, మహా:** మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో ఉన్న నేషనల్ పార్క్ ప్రాంతంలో భద్రతా దళాలు మరియు నక్సలైట్ల మధ్య భీకర ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ మరియు మహారాష్ట్ర పోలీసుల సి-60 కమాండో యూనిట్ యొక్క సంయుక్త చర్యలో, 12 మందికి పైగా నక్సలైట్లు హతమయ్యారని సమాచారం. అయితే, ఈ సంఖ్య ఇంకా అధికారికంగా ధృవీకరించబడలేదు, కానీ ఎన్‌కౌంటర్‌లో మరింత మంది నక్సలైట్లు హతమయ్యే అవకాశం ఉంది.

## నివాళులర్పించిన ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన అయితగాని అయోధ్య(85) గ్యాస్ స్ట్రోక్ తో చనిపోగా ఆయన పార్థివదేహానికి పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీళ్ళచెరువు గ్రామానికి చెందిన తాజా మాజీ వార్డు సభ్యుడు అయితగాని రంగయ్య తండ్రి అయోధ్య మృతి చెందినట్లు కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ రెడ్డికి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సమాచారం అందించగా స్పందించిన వారు అయోధ్య నివాసానికి వెళ్ళి పార్థివదేహానికి నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుమారులు అయితగాని శేఖర్, రంగయ్యలను పరామర్శించారు. ధైర్యం చెప్పారు. అయోధ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## డబ్బు జబ్బును తెస్తుంది - ఆధిపత్య ధోరణి అంతరాలను పెంచుతుంది



**బోనకల్, ఫిబ్రవరి 9, మహా :** మానవ సమాజాన్ని చీల్చుతున్న ఏ ఆధిపత్యానికైనా ఐకమత్యంతో చెక్ చెప్పొచ్చని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన టీమ్ బిల్డింగ్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా కొండలరావు మాట్లాడుతూ డబ్బు జబ్బు, ఇతర ఆధిపత్యధోరణులు, అంతరాలను పెంచే సామాజిక ధోరణులు, ఆచారాలను వదిలించుకుంటేనే మనిషి ఋషిగా మారతాడన్నారు. తేలిక కాకున్నా ఇది అసాధ్యం మాత్రం కాదన్నారు. కలిసి శ్రమించే సంస్కృతి ఉన్నపుడే అసలైన ఆనందం విలువ తెలుస్తుందన్నారు. ప్రస్తుతం సమాజంలో ఓటుతో సహా ప్రతిదీ సరుకుగా మారిందన్నారు. పెట్టుబడి ప్రతి నట్టింట్లో విలయ తాండవం చేస్తోందన్నారు. అవసరం కోసం ఉత్పత్తి కాకుండా అమ్మకం కోసం ఉత్పత్తి చేసే సమాజం ఉండడమే దీనికి కారణం అన్నారు. సామాజిక అవసరాలను సమానంగా అందించగలిగే ఉత్పత్తి విధానం ఉన్నపుడు మాత్రమే వినిమయ సంస్కృతికి చెక్ చెప్పొచ్చని తెలిపారు. అప్పుడు మాత్రమే డబ్బుకు కాకుండా మనిషికి అసలైన విలువ పెరుగుతుందన్నారు. ఏ మనిషికి ఎప్పటికీ అన్ని విషయాలు తెలిసే అవకాశం ఉండదన్నారు. పరస్పర సహకారం లేకుండా మానవ మనుగడ, సమాజ పురోగతి సాధ్యం కాదన్నారు. ప్రతి వ్యక్తి తాను నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి జీవితాంతం కృషి చేయాలని సూచించారు. తనతో పాటు తన టీమ్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆశయం కోసం పని చేసే టీమ్ నిరంతరం తమ పని విధానాన్ని సమీక్షించుకోవాలన్నారు. టీమ్ అంటే పదవులకోసం, సంపాదన కోసం, అధికారం కోసం ముఠా కట్టడం కాకూడదని చెప్పారు. ఆశయం కోసం పని చేసే ఉన్నత విలువలు జీవితాంతం పెంచుకునే వారి సమూహం అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, అప్పాచారి, చలమల అజయ్ కుమార్, హరికిషన్ రావు, రచ్చా శివరావు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో చిరస్మరణీయ గౌరవం



## ఖమ్మం వాసి పుల్లం రాజుకు డాక్టరేట్

- చెన్నైలో అంగరంగ వైభవంగా సన్మానం
- సేవా కార్యక్రమాల్లో విశిష్ట గుర్తింపు
- అఖిల భారత సేవా రంగంలో అరుదైన గౌరవం
- సేవా పథంలో విశేష కృషి

**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 09, మహా:** చెన్నై ఎగ్మోర్ రాజా అన్నామలై మందిరంలో జరిగిన స్నాతకోత్సవంలో ఖమ్మం వాసి టి.వి. పుల్లంరాజుకు అమెరికాలోని సౌత్ వెస్ట్రన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. సామాజిక సేవా విభాగంలో విశేష సేవలు అందించినందుకు తమిళనాడు మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హెచ్.వి. హాండే, గ్లోబల్ అచీవర్స్ ఛైర్మన్ డాక్టర్ ఆర్. సెల్వం, జిల్లా మెజిస్ట్రేట్ హరిదాసు, ఏసీపీ రాజారాం చేతుల మీదుగా ఆయనకు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేశారు.

### ఉద్యమాల్లోనూ సేవా సంకల్పం

**పు**ల్లంరాజు విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 2000-2005 మధ్య మహబూబాబాద్ జిల్లా బయ్యారం కోదండరామచంద్రాలయం దేవస్థానం అధ్యక్షుడిగా సేవలందించి దేవాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆలయానికి సంబంధించి ప్రత్యేకంగా ఫంక్షన్ హాల్ నిర్మించి, దాని ఆదాయాన్ని దూప దీప నైవేద్యాలకు వినియోగించేలా చర్యలు చేపట్టారు.

### భక్తుల నిత్యసేవలో గురుస్వామిగా

**1993**లో అయ్యప్ప మాల ధరించి అప్పటి నుంచి అయ్యప్ప భక్తులకు ఉచితంగా నిత్యపూజా విధానం పుస్తకాలు అందిస్తున్నారు. 2012లో శ్రీ ధర్మశాస్తా అన్నదాన సేవాసమితిలో చేరి 2016లో సంస్థను ట్రస్ట్‌గా రిజిస్ట్రేషన్ చేయించి, ట్రస్ట్ కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా శ్రీ దివ్య మణికంఠ అన్నదాన సేవాసమితి ట్రస్ట్ ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు.

### అఖిల భారత అయ్యప్ప సేవా విభాగంలో..

**2015**లో శ్రీ శ్రీ శ్రీ సమర్థ సద్గురు సాయినాథ మందిర నిర్మాణంలో భాగస్వాములై దేవాలయ కమిటీ సహాయ కార్యదర్శిగా సేవలందించారు. 2020లో అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచారసభ ట్రస్టులో సభ్యుడిగా చేరి, ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఈ సంస్థ రాష్ట్ర అధ్యక్షు డిగా సేవలందిస్తున్నారు. శబరిమల భక్తుల సౌకర్యార్థం ఎరుమేలి - పంబ మార్గంలోని నారాయ ణతోడులో అన్నదాన మందిర నిర్మాణ కమిటీ జాయింట్ సెక్రటరీగా, వర్కింగ్ కమిటీ ఛైర్మన్‌గా కీలక భాధ్యతలు నిర్వహిస్తున్నారు.

### సామాజిక సేవలో నూతన అధ్యాయాలు

**పు**ల్లంరాజు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్వగ్రామమైన బయ్యారంలో పూర్వ విద్యార్థుల సంఘం ద్వారా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు.





# రైతుకు నిధుల వర్షం

గృహహీనులకు ఆత్మీయ ఆశ్రయం...

అమలులో వ్యూహ మార్పు

నిధుల తక్షణ జమ - లబ్ధిదారులకు ఊరట

రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ

ఇండ్లకు జాబితా ఖరారు

మండలాల వారీగా సమగ్ర కార్యాచరణ

**ఖమ్మం, ఫిబ్రవరి 9, మహా:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు ముఖ్య ప్రజా సంక్షేమ పథకాలకు సంబంధించి అమలు వ్యూహంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. తొలుత ఒక్కొక్క గ్రామంలో ఈ నాలుగు పథకాలను అమలు చేయాలనే ప్రణాళిక అనుకున్న విధంగా సాఫల్యం సాధించలేక పోవడంతో, సులభతరమైన పథకాలను ముందుగా అమలు చేసి, మిగతావాటిని దశల వారీగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేసే 'రైతు భరోసా' , 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలను తక్షణమే అమలు చేయాలని, ఇతర పథకాలను అనుసంధానంగా అమలు చేయాలని నిర్ణయించబడింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది.

## నేపథ్యం - నూతన వ్యూహం

రాష్ట్ర ప్రభుత్వం గత నెల 26న మండలానికి ఒక గ్రామం చొప్పున 'రైతు భరోసా', 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా', 'రేషన్ కార్డులు', 'ఇందిరమ్మ ఇండ్లు' పథకాలను ప్రారంభించింది. ఏకకాలంలో అన్నీ అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగినప్పటికీ, ఎన్నికలు, కార్యాచరణలోని సవాళ్లు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ తదితర అంశాల కారణంగా ఈ వ్యూహాన్ని సవరించడం అవసరమైంది.

## రేపటి నుంచి రైతు భరోసా - నిధుల జమ ప్రక్రియ వేగవంతం

రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు అవసరమైన లబ్ధిదారుల వివరాలు ఇప్పటికే ప్రభుత్వానికి క్లియర్‌గా ఉన్నాయి. వ్యవసాయానికి పనికి రాని భూములను ప్రభుత్వమే బ్లాక్ చేసేసిన నేపథ్యంలో, అర్హత పొందిన 3 లక్షల 50 వేల ఎకరాల భూములకు రైతు భరోసా నిధులు జమ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఒక ఎకరా వరకు భూమి కలిగిన రైతులకు మందికి పెట్టుబడి సాయం జమ చేయబడింది. సోమవారం లేదా మంగళవారం నాటికి రెండు ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు కూడా ఈ పథకం వర్తింపచేయనున్నారు. మూడు ఎకరాల వారికి తదుపరి విడతలో నిధులు అందించనున్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

భూమిలేని వ్యవసాయ కూలీలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో నిధులు జమ చేయడానికి అవసరమైన ప్రక్రియను ప్రభుత్వం పూర్తిచేసింది. అందుకు అవసరమైన ఖాతా వివరాలను ఇప్పటికే అధికారులు సేకరించగా, అదే సమయంలో నిధుల విడుదలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

## రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియగా కొనసాగింపు

రేషన్ కార్డుల పరిశీలన, కొత్త దారులకు మంజూరు, పాత కార్డుల వెరిఫికేషన్ వంటి కార్యక్రమాలను నిరంతర ప్రక్రియగా కొనసాగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆన్లైన్‌లో నిత్యం వెరిఫికేషన్ జరిపి, అర్హుల వివరాలను అనుసంధానంగా అప్‌డేట్ చేస్తూ లబ్ధిదారులకు న్యాయం చేసేలా చర్యలు చేపట్టింది.

## ఇందిరమ్మ ఇండ్లకు జాబితా ఖరారు

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హుల ఎంపిక దాదాపుగా పూర్తయింది. మొదటి విడత లబ్ధిదారుల జాబితా ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇన్‌ఛార్జ్ మంత్రులు వీరి ఎంపికకు ఆమోదం తెలపాల్సి ఉండగా, వారి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన వెంటనే, లబ్ధిదారుల ఖాతాల్లో తొలి విడతగా రూ. 1 లక్ష జమ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ప్రజా సంక్షేమంలో నిరంతర చర్యలు

ప్రభుత్వ లక్ష్యం ఏకకాలంలో అన్నీ పథకాలను అమలు చేయడం కాకుండా, ప్రణాళికబద్ధంగా ముందుకు సాగడం. రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా మొదటగా, తరువాత రేషన్ కార్డులు, అనంతరం ఇందిరమ్మ ఇండ్లు ఇలా దశలవారీగా అన్ని పథకాలను పూర్తి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వ్యూహ రచన చేసింది. అర్హులందరికీ న్యాయం జరిగేలా సమగ్ర కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# రక్తదాతల త్యాగానికి చిరంజీవి ఘనసత్కారం

సేవా గుణంతో మెగా అభిమానుల విశ్వాసం

రక్తదానం చేసిన వారందరికీ ప్రత్యేక గౌరవం

సమాజసేవలో చిరంజీవి ట్రస్ట్ అపూర్వ కృషి




**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 9, మహా:** సేవకు అంకితమైన వారిని గౌరవించడం సమాజ బాధ్యత అని పద్మవిభూషణ్ చిరంజీవి పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారిని సత్కరించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సహాయ నిరహాయ పరిస్థితుల్లో రక్తదానం చేసే ప్రతి ఒక్కరూ నిజమైన మహనీయులని ప్రశంసించారు. రక్తదానం చేసే సంస్కృతిని స్థిరపరిచేందుకు చిరంజీవి ట్రస్ట్ ఏర్పాటైనప్పటి నుంచి లక్షలాది మంది రోగులకు ప్రాణదానం లభించిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన సాదిక్ అలీతో పాటు మరెంతోమంది రక్తదాతలను ఘనంగా సత్కరించారు. నిస్వార్థంగా సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యాచరణను ప్రారంభించానని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా కొనసాగిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. చిరంజీవి రక్తదాన సేవా కార్యక్రమం ద్వారా ఎందరో ప్రాణాలు నిలబడినట్లు వైద్యులు తెలిపారు. సేవకోసం ముందుకు వచ్చే ప్రతి ఒక్కరిని సమాజం గౌరవించాలని మెగాస్టార్ సూచించారు. యువత పెద్ద సంఖ్యలో రక్తదాన కార్యక్రమంలో పాల్గొని, మరింత మందికి ఆశాజ్యోతి కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వైద్య నిపుణులు, రక్తదాతలు పాల్గొన్నారు. రక్తదానం చేయడం మానవతా దృక్పథానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చిరంజీవి కోరారు.

# గ్రామీణ వైద్యులకు ప్రత్యేక గుర్తింపు అవసరం

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 9 , మహా:** గ్రామీణ వైద్యులు అహర్నిశలు సేవలందిస్తున్నప్పటికీ వారికి గుర్తింపు లేకపోవడం గమనార్హమని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ అభిప్రాయపడ్డారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలెవరికీ అందని అత్యవసర సేవలను అందించేందుకు గ్రామీణ వైద్యులు నిరంతరం పాటుపడుతున్నారని, వారి కృషిని ప్రభుత్వం గౌరవించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఖమ్మం బైపాస్ రోడ్డులోని క్రిష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజా సంక్షేమానికి నడుముదండంగా ఉన్న గ్రామీణ వైద్యులు తమ కుటుంబాల సంరక్షణను పక్కనబెట్టి, సమాజానికి అంకితమై పనిచేస్తున్నారని, వారి సేవలకు సముచిత గౌరవం దక్కేలా ప్రభుత్వ పాలకులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, కానీ గ్రామీణ వైద్యులను పూర్తిగా పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. వీరికి తగిన గుర్తింపు లభించేందుకు తాను శాసనమండలిలో ప్రత్యేకంగా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.



## జర్నలిస్టుకు ఇళ్ల స్థలాల కోసం వినతి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 మహా:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి జర్నలిస్టులకు దయాకర్ రెడ్డి ని కలిసి సమస్యను వివరించారు. ఇళ్ల స్థలాలు జర్నలిస్టుల కోరిక మేరకు స్థానికంగా స్థలాలు అందించేలా కార్యచరణ ను రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ విషయం ను మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పోలంపల్లి నాగేశ్వరరావు, డేగల వెంకటేశ్వర్లు, ఎస్.నరసింహారావు, మందుల నాగరాజు, వనం అచ్యుత్రావు, గంజికుంట్ల వెంకన్న, గొలుసు ఆంజనేయులు, మాతంగి భార్గవ్, కొలికపొంగు సతీష్, లక్ష్మణ్, తిప్పర్తి సైదులు, రామచంద్రారావు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను వేధిస్తున్న వాసిరెడ్డి సంపత్ పై కేసు



**కారేపల్లి, ఫిబ్రవరి 9, మహా:** దేవాదాయ శాఖ సిబ్బందిని వేధిస్తూ విధులకు ఆటకం కలిగిస్తున్న కారేపల్లి కి చెందిన వాసిరెడ్డి సంపత్ కుమార్ పై కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఆదివారం కేసు నమోదయింది. పోలీసుల కథనం ప్రకారం... కారేపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి సంత గుడిలో మూడు మోహన్, రాందాస్ అనే ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. గుడి సమీపంలోనే నివాసం ఉంటున్న వాసిరెడ్డి సంపత్ కుమార్ అనే వ్యక్తి గుడిలో పనిచేస్తున్న ఎండోమెంట్ ఉద్యోగుల విధులకు ఆటకం కలిగిస్తూ నానా విధాలుగా ఇబ్బంది పెడుతున్నాడు. రాందాస్, మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారేపల్లి పోలీసులు వాసిరెడ్డి సంపత్ కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పదేళ్లుగా ఏ పని చేయకుండా బ్లాక్ మెయిలింగ్ నే వృత్తిగా మల్చుకున్న వాసిరెడ్డి సంపత్ కుమార్ పై కారేపల్లి పోలీసులకు ఇప్పటికే ఆరుగురు ఫిర్యాదు చేశారు. విధులకు ఆటంకం కలిగించిన ఒక్క ఫిర్యాదు పై మాత్రమే కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసారు. మిగతా ఫిర్యాదుల పై విచారణలో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలొస్తున్నాయి.

## కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించటమే లక్ష్యం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 మహా:** జిల్లాలో కమ్యూనిటీ హెల్సెంటర్లలో కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి ( డీసీహెచ్ఎ) డాక్టర్.కె. రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్సెంటర్ హాస్పిటల్ ను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. వార్డులకు వెళ్లి రోగులను కలిసి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లా వ్యాప్తంగా ఉన్న హస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైద్యం కు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. జిల్లాలోని హాస్పిటల్ లో మందుల కొరత లేదన్నారు. ప్రతీ హస్పిటల్ కు వచ్చే మందులను ఈ ఔషద్ పోర్టల్ లో నమోదు చేయిస్తున్నటు తెలిపారు. మందులు ఉన్నాయా.. లేవా అనే విషయం పోర్టల్ లో చూస్తే తెలిసిపోతుందని అన్నారు. ప్రభుత్వ దవాఖానాలకు రోగుల సంఖ్య పెరిగేలా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్పోరేట్ కంటే మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్లు తెలిపారు. ప్రతీ హస్పిటల్ లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నేలకొండపల్లి సీహెచ్సీ కి ప్రహరీ గోడ, ఆర్.వో. ప్లాంట్ ను మంత్రి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురామిరెడ్డి ని కోరగానే స్పందించి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఆయన వెంట వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నిలయంగా ధంసలాపురం బ్రిడ్జి

### రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

- స్పీడ్ బ్రేకర్లు లేవనే ధీమాతో వేగంగా దూసుకెళ్తున్న వాహనాలు
- తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

ఖమ్మం నగర శివారులోని ధంసలాపురం బ్రిడ్జి వాహనదారులకు ప్రాణహానికర మార్గంగా మారింది. చిన్నదిగా, సంకుచితంగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనదారులు మార్జిన్ కోల్పోయి తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. గత వారం రోజుల వ్యవధిలోనే ఐదు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ఖమ్మం అర్బన్, మహా

**స్పీడ్ బ్రేకర్లపై విన్నపాలు - స్పందించని అధికారులు**

వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు కనీసం ఐదు నుంచి ఆరు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు పోలీసులకు పలు మార్లు విజ్ఞప్తి చేశారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. బ్రిడ్జి చిన్నదిగా ఉండటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు అతి సమీపంగా వెళ్లాల్సి వస్తుంది. ఫలితంగా నియంత్రణ కోల్పోయే ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి.

**ప్రమాదాలపై అధికారుల నిర్లక్ష్యం - తక్షణ చర్యలు చేపట్టాలి**


ఇప్పటికైనా పోలీసులు, సంబంధిత అధికారులు స్పందించకపోతే మరిన్ని ప్రాణనష్టాలు జరగడం ఖాయమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రించకపోతే పరిస్థితి మరింత తీవ్రంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

FOLLOW: @ANNTELUGU
10-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఓ మధురమైన కలయిక

## వెంకటాపురంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- గురువుల గొప్పతనాన్ని మరువకూడదు -రాయల నాగేశ్వరరావు
- స్నేహితులతో మళ్లీ కలవడం ఆనందదాయకం - పూర్వ విద్యార్థులు
- తాము చదివిన పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి -స్పష్టమైన సందేశం




**ముదిగొండ, ఫిబ్రవరి 9 , మహా:** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ వేదికగా ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974 నుంచి 1990 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. యాభై సంవత్సరాల తర్వాత బాల్య మిత్రులతో మళ్లీ కలిసిన ఆనందంలో వృద్ధిపరిచిన పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిం చుకుని, కుటుంబ యోగక్షేమాలను విచారించు కున్నారు.

గురువులకు ఘన సన్మానం %–% పాఠశాల అభివృద్ధికి ప్రతిజ్ఞ ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, గురువుల ఘనతను స్మరించుకుంటూ మాట్లాడుతూ, "గతంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రేమతో చదివించేవారు. తల్లిదండ్రుల తర్వాత గురువులకు ఉన్న స్థానం అమోఘం. తమ జీవితాల్లో విజయానికి మూల కారణమైన ఉపాధ్యాయులను సన్మానించడం ఎంతో గర్వకారణం" అని పేర్కొన్నారు. అంతేకాదు, పూర్వ విద్యార్థులు కలిసి తాము చదివిన పాఠశాల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. విద్యార్థులుగా తమకు ఉపయోగపడిన స్థలం, గుణపాఠాలు అందించిన గురువులు, బుద్ధి వికాసాన్ని పెంచిన పాఠశాలను మరవకూడదని స్పష్టం చేశారు.

**50 ఏళ్ల విరామం తర్వాత మళ్లీ బాల్య స్నేహితులతో కలయిక**

నూటికి నూరుపాళ్లు ఆనందంలో మునిగిపోయిన పూర్వ విద్యార్థులు, విద్యార్థి దశలోని మధురమైన క్షణాలను తలచుకుంటూ నాటి రోజుల్ని గుర్తు చేసుకున్నారు. ఆ క్షణాలు జీవితాంతం మధురస్మృతులుగా నిలుస్తాయని భావన వ్యక్తంచేశారు. అనంతరం తమకు విద్యాబోధ చేసిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమ్మేళనాలు నిరంతరం కొనసాగించుకోవాలని నిర్ణయించుకున్న పూర్వ విద్యార్థులు, తమ గురువులకు, పాఠశాలకు ఎప్పటికీ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.



## సాంకేతిక విద్యతో ఆర్థికాభివృద్ధి సాధించాలి




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 మహా:** విద్యార్థులు సాంకేతిక విద్యతో ఉపాధి మార్గాల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం వసుంధర ఒకేషనల్ జూనియర్ కాలేజీ వార్షికోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... విద్యార్థులు స్వయం ఉపాధి వైపు పయనించాలని అన్నారు. ప్రభుత్వం యువత ఉపాధి కోసం అనేక రంగాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాన్ని కల్పించే వృత్తి విద్యా కోర్సులను గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన యాజమాన్యం సేవలను ప్రశంసించారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో విద్యార్థులు లక్ష్యం ను చేరుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేర్ గౌడ్, కాలేజీ యాజమాన్యం కుమార్, ఆనంద్ కుమార్, కన్యాకుమారి, విజయ కుమారి, ఇంచార్జీ ప్రిన్సిపాల్ దుర్గ, సిబ్బంది సుగుణ, నవ్య, శ్రీలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగా అక్షరాలతోవ వార్షికోత్సవం




**ఖమ్మం , ఫిబ్రవరి 9 , మహా:** సాహిత్యం సమాజ హృదయస్పందనకు ప్రతిబింబం కావాలని, సమాజ మార్పుకు దారి చూపే శక్తిగా నిలవాలని పిలుపునిచ్చిన అక్షరాల తోవ సాహితీ సంస్థ ఏడవ వార్షికోత్సవ వేడుక ఆదివారం ఖమ్మం జెడ్పీ మీటింగ్‌హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. నామా పురుషోత్తం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి పరిశ సీతారత్నం ట్రస్ట్ వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య, స్పర్శ సామాజిక అధ్యయన కేంద్రం చైర్మన్ స్పర్శ భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భాస్కర్ మాట్లాడుతూ కవిత్వం ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని, సామాజిక బాధ్యతను కలిగి ఉండే రచనలు ప్రోత్సహించాలన్నారు.

## ఐటీసీలో తిఎన్టీయూసి ఘన విజయం



**బూర్గంపాడు, ఫిబ్రవరి 9, మహా:** ఐటీసీ సంస్థలో తిఎన్టీయూసి ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తిఎన్టీయూసి అధ్యక్షుడు కనకమెడల హరి ప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లి రవివర్మ, జాతీయ మాల మహానాడు ఉద్యోగ సంఘ అధ్యక్షుడు పుట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న తిఎన్టీయూసి నాయకత్వాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు సెల్వాది జస్వంత్, బొప్పని ప్రభాకర్, ఎల్ శ్రీను, బొజ్జ రవి, శ్రీనివాసరావు, వెంకట్రావు, బి శ్రీను, శ్యామ్ పాల్గొన్నారు.

## త్రాగునీరు సమస్య పరిష్కరించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు



**మధిర, ఫిబ్రవరి 9, మహా:** మండల పరిధిలోని తోండల గోపవరం గ్రామంలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిష్కరించారు గ్రామానికి గతంలో స్థానికంగా ఉపయోగించుకునేందుకు బోర్ ఉండగా ఆ బోరు లో నీరు అడుగంటి పోయింది దీనికి తోడు మిషన్ భగీరథ నుంచి వచ్చే నీరు రైల్వే ట్రాక్ నిర్మాణం వల్ల ట్రాక్ ఇవతల వైపు గల గ్రామాలకు నీరు నిలిచిపోవడంతో తొండల గోపవరం ప్రజలు గత కొన్ని రోజులుగా నీటి సమస్య ఎదుర్కొనుచుండగా స్థానిక నాయకులు మదిర వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి సొంత ఖర్చులతో తొర్లపాడు ట్యాంకు వెళ్ళు బోర్ నుంచి తొండల గోపవరం గ్రామానికి వెళ్లే కలెక్షన్ కు లింకింగ్ చేయడం జరిగింది. తద్వారా గ్రామంలో తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమైంది సొంత ఖర్చులతో తాకిరెడ్డి సమస్య పరిష్కారం చూపిన కాంగ్రెస్ పార్టీ నాయకుల చొరవకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

FOLLOW: @ANNTELUGU
10-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అడవిని ఆక్రమించేందుకు ఆదివాసీ జీవితాలను బలిచేస్తున్న పాలకులు



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి9, మహా:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌పై సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతి చెందారని, ఇద్దరు జవాన్లు మరణించారని పోలీసులు ప్రకటించగా, మరణాల సంఖ్య పెరిగే అవకాశముందని సమాచారం. అయితే, వీరిలో ఎంతమంది నిజమైన మావోయిస్టులు? ఎంతమంది అమాయక ఆదివాసీలు? అన్నది అస్పష్టమే అని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ అనుమానం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై మాస్‌లైన్ పార్టీ "మోడీ–షా ప్రభుత్వం మావోయిస్టు పేరుతో ఆదివాసీ హత్యలను నెరవేరుస్తోంది. భూ సంపదను లూటీ చేసేందుకు, కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కలిగించేందుకు గిరిజనులను టార్గెట్ చేస్తోంది" అని తీవ్ర ఆరోపణలు చేసింది

# తాత మధు వైఖరి మార్చుకోవాలి



**కారేపల్లి ,ఫిబ్రవరి 9,మహా:** తాత మధు ఖమ్మం జిల్లా కి అధ్యక్షులు కానీ వైరా నియోజకవర్గానికి కాదు.వైరా నియోజవర్గానికి ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి తర్వాత రెండు సార్లు ఓటమిపాలైన బానోత్ మదన్ లాల్ కు కేసిఆర్. కేటీఆర్. హరీష్ రావు మదన్ లాల్ పై నమ్మకంతో తనకి వైరా నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా నియమించారు .వైరా నియోజవర్గంలో మీరు పర్యటిస్తున్న క్రమంలో వైరా నియోజవర్గ ఇన్చార్జి బానోత్ మదన్ లాల్ కు సమాచారం ఇవ్వకుండా మరియు మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు. కార్యకర్తలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఉండటం కరెక్టు కాదు అని చందు నాయక్ ఆరోపించారు ఇకనుండి అయినా వర్గ విభేదాలు లేకుండా వైరా నియోజకవర్గ ఇన్చార్జిని.నియోజకవర్గస్థాయి నాయకులను.మండల స్థాయి నాయకులను కలుపుకొని మండలాలలో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ పై వ్యతిరేక పోరాటాలు చేస్తూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా పనిచేయాలని వారు కోరారు

# జవహర్ విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 9, మహా:** అశ్వారావుపేట మండల కేంద్రంలోని జవహర్ విద్యాలయం తన 40వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. 39 ఏళ్లుగా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తూ, వేలాదిమందిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఈ పాఠశాల ప్రస్తుతం విద్యా రంగంలో గుర్తింపు పొందిన ప్రముఖ సంస్థగా నిలిచింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, వేలాదిమంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నాణ్యమైన విద్యను అందించడంలో జవహర్ విద్యాలయం ఒక ఆదర్శం అని అతిథులు ప్రశంసించారు. ఈ పాఠశాలలో చదివి, ప్రస్తుతం ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాల్లో విజయాలు సాధించిన పూర్వ విద్యార్థులు ఈ వేడుకకు హాజరై తమ పాఠశాల గురించిన మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ విద్యాలయం లేని మా జీవితాలు అసంభవం అని భావోద్వేగానికి లోనయ్యారు. నేటి తరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారుల్లో ఇంత ప్రతిభ దాగుందా? అని పలువురు ఆశ్చర్యపోయారు.



# గురుకులంలో ఫుడ్ పాయిజన్ కలకలం

విద్యార్థిని అస్వస్థత - అధికారుల ఉదాసీనతపై విమర్శలు

ప్రభుత్వ హాస్టళ్లలో భద్రతా లోపాలు - నాణ్యతపై పెద్ద ప్రశ్నార్థకం

హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నదా?



వైరా, ఫిబ్రవరి 9 ,మహా: ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల నిర్వహణలో విఫలత మరోసారి బయటపడింది. ఖమ్మం జిల్లా వైరా ఎస్సీ గురుకులం హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. హాస్టల్‌లో సరైన పర్యవేక్షణ లేకపోవడం, నాణ్యమైన ఆహారం అందించకపోవడం వల్ల మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని జి. రమ్య తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిపాలైంది. ప్రభుత్వ హాస్టళ్లలో తరచూ జరుగుతున్న ఇలాంటి ఘటనలపై అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల భద్రతను ప్రశ్నార్థకంగా మార్చింది.

### అధికారుల అవహేళన

### -విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు

ప్రభుత్వ హాస్టళ్లలో జరుగుతున్న ఆహార కల్తీ, ఫుడ్ పాయిజన్ ఘటనలు గత కొంతకాలంగా పెరుగుతున్నా, సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతోంది. వైరా ఎస్సీ గురుకులంలో విద్యార్థిని అస్వస్థతకు గురైనప్పటికీ, ప్రిన్సిపల్ సహా సంబంధిత అధికారులు కనీస స్పందన కూడా లేకుండా వ్యవహరించడం దారుణమని నేతలు మండిపడుతున్నారు.

### నాణ్యతపై నిర్లక్ష్యం - పర్యవేక్షణ కోసమేనా?

### తక్షణ చర్యలు లేకుంటే ఉద్యమమే మార్గం

వైరా గురుకులం ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలనీ, బాధిత విద్యార్థిని జి. రమ్యకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రిన్సిపల్ సహా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు డిమాండ్ చేసింది. ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, మరింత తీవ్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమవుతున్నామని హెచ్చరించింది.

పిడిఎస్యు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల ఆరోగ్య భద్రతకు కనీస పరిరక్షణ కూడా లేదు. అధికారుల బాధ్యతారాహిత్యంతో విద్యార్థుల జీవన నాణ్యత ప్రమాదంలో పడింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా దిగజారాయి. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆపకపోతే, తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తాం" అని హెచ్చరించారు.

# ఆటో డ్రైవర్ వైద్యానికి ఆర్థికసాయం

**కారేపల్లి ఫిబ్రవరి 9, మహా:** కారేపల్లికి చెందినఆటో డ్రైవర్ ఎస్కె.షఫీ వైద్యం తోటి ఆటో యూనియన్ ఆదివారం ఆర్థిక సాయం అందించింది. షఫీకి గుండె ఆపరేషన్ జరిగింది. ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో ఆటోయూనియన్ ఆధ్వర్యం లో రూ.11 వేలను షఫీకి అందజేశారు. త్వరగా కోలుకోవాలని యూనియన్ నాయకులు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాగవెల్లి ప్రభాకర్, సైదులు, దంతాల వెంకట్, చింతల శ్రీను, జయం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కుల గణన కాదు...
# కుట్రల గణన

## తప్పుల తడకగా ప్రభుత్వం విడుదల చేసిన సర్వే

బీసీలకు తీవ్ర అన్యాయం - టిడిపి నేతల ఫైర్

ఎస్సీ వర్గీకరణ అంశంలోనూ మోసం - టిడిపి విమర్శలు

రిజర్వేషన్ల విషయంలో కుట్రపూరిత ఆలోచనను ఉపేక్షించమని హెచ్చరిక



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 9, మహా:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసిన సమగ్ర కుటుంబ బీసీ కుల గణన పూర్తిగా అవాస్తవాలతో నిండి ఉందని, ఇందులో తప్పుల తడక స్పష్టంగా కనిపిస్తోందని ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ సర్వే బీసీలకు న్యాయం చేయడం కాదు, నయవంచనకే నిదర్శనమని టిడిపి నేతలు మండిపడ్డారు. బీసీ జనాభాను తక్కువగా చూపించడమే కాకుండా, కొత్తగా ముస్లిం బీసీలను చేర్చి దిగ్బంధన రాజకీయాలకు తెరలేపారని ఆరోపించారు.

### బీసీల సంఖ్య తగ్గిందా? కుట్ర జరిగిందా?

తెలంగాణ రాష్ట్ర స్థాపన ముందు బీసీ జనాభా 51 శాతంగా ఉండగా, తాజాగా ప్రకటించిన గణనలో 46 శాతానికి పడిపోవడం వెనుక కుట్ర దాగి ఉందని టిడిపి నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇది బీసీల హక్కులను దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యూహం తప్ప మరొకటి కాదని ఆరోపించారు. జనాభా తగ్గినట్లు చూపించడం ద్వారా బీసీలకు రావాల్సిన రాజకీయ, ఆర్థిక, సామాజిక అవకాశాలను నిలువరించాలనే కుట్ర సాగుతోందని టిడిపి నేతలు వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రావాల్సిన హక్కులను కాలరాసే విధంగా సర్వే నివేదికను రూపొందించిందని, ఈ కుట్రను బహిర్గతం చేసేందుకు టిడిపి ఉద్యమ బాట పట్టేలా సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెనుకబడిన వర్గాలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసినట్లు, తెలంగాణ ప్రభుత్వం కూడా అదే విధంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం బీసీలను బలిచేయొద్దని, లేకపోతే తెలుగుదేశం పార్టీ ప్రజలను చైతన్యపరిచి రిజర్వేషన్ల కోటా కాపాడే వరకు పోరాడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి పార్లమెంట్ హడ్ హక్ కమిటి సభ్యులు కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, మందపల్లి కోటేశ్వరరావు, చుండూరు రాజరాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, కర్నాటి అశ్విని కుమార్, మల్లెంపాటి లహరిన్, నాగాండ్ల లక్ష్మణ్, బోడేపూడి రవి, వెంకటేశ్వర రావు, నూకరపు కోటి, మద్దినేని శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

### మత ప్రాతిపదికన కొత్త వర్గీకరణ

తెలంగాణ ప్రభుత్వం హిందూ బీసీ - ముస్లిం బీసీ అనే కొత్త వర్గీకరణ తెరపైకి తెచ్చిందని, భవిష్యత్తులో వారికి ఏ రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటున్నదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్యాయ విధానం బయటపడినట్లు ఈ నివేదిక తేటతెల్లం చేసిందని వారు విమర్శించారు.

### ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వ భ్రమలు - మోసపూరిత తీర్మానం

ఎస్సీ వర్గీకరణ విషయంలో గవర్నర్ ఆమోదం పొందకుండా తప్పుడు ప్రచారం చేయడం, అసెంబ్లీలో వర్గీకరణ జరిగిందని చెప్పుకోవడం పూర్తిగా ప్రజలను మోసం చేయడమేనని టిడిపి నేతలు ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఎస్సీలను విభజించి, వారిని కుల రాజకీయాల్లో ఇరికించేందుకు పన్నిన కొత్త వ్యూహమే ఇది అని వారు వ్యాఖ్యానించారు.

## ఆనందోత్సాహాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కూసుమంచి, ఫిబ్రవరి 09,మహా:** పాలేరునియోజక వర్గంలోకూసుమంచి మండలంలో జీళ్ళచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 1995 – 1996 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అధ్యక్షతన సమ్మేళనం 30 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ముందుగా ఆనాడు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రాజయ్య, లక్ష్మీకుమారి, ఎండి. పాయజ్ , సుజాత ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రాజయ్య, లక్ష్మీ కుమారి, ఎండి పాయజ్, సుజాత, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కలిసి తోటి విద్యార్థులైన మొక్క ఉపేందర్, కత్తి ఉపేందర్, అంబాల నాగేశ్వరరావు, నల్లమల్ల కేశ్వర రావు మరణించడంతో వారికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వివిధ ప్రాంతాలలో ఉన్న పూర్వ విద్యార్థులు తమ పరిచయ కార్యక్రమాన్ని చేసుకుని తమ అధ్యాపకులను గౌరవంగా జ్ఞాపికలు శాలువాలతో సత్కరించుకున్నారు.

## గంగాధరణి నాగేశ్వరరావు మృతి



**కారేపల్లి, ఫిబ్రవరి 9, మహా:** కారేపల్లి మండలం విశ్వనాధపల్లికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ కార్యకర్త గంగాధరణి నాగేశ్వరరావు(58) ఆదివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగేశ్వరరావు పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతదేహాన్ని మాజీ ఎంపీటీసీ వద్దె అజయ్‌బాబు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండలకార్యదర్శి కే.నరేంద్రలు సందర్శించి మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వనాధపల్లి ప్రాంతంలో పార్టీని రక్షించటంలో సమరశీల పోరాటాలలో వెనకాడుకు వేయని నిక్కార్చైన కార్యకర్త అని అన్నారు. అనేక కేసులు, నిర్భాధాలు, శత్రువుల దాడులు ఎదుర్కోని తోటి కార్యకర్తల మానసిక స్థైర్యం కోల్పోకుండా అండగా ఉన్నారన్నారు. నివాళ్ళు అర్పించిన వారిలో నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, తుమ్మోజు రాంమ్మూర్తి, ఎస్‌కె.సైదులు, ఇమ్మడి సర్వయ్య, మేస్త్రీ సైదులు, సూరపురెడ్డి ఇంద్రారెడ్డి, దొంతు అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికి సంక్షేమ పథకాలు ఇవ్వాలి



**కారేపల్లి, ఫిబ్రవరి 9, మహా:** అర్హులందరికి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. కారేపల్లి మండలంలో ప్రతి గ్రామపంచాయతీలో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలకు అర్హులు ప్రకటించారని గ్రామాల్లో ఎందరో అర్హులు ఉండగా కొందరికే ఫలాలు అందుతున్నాయన్నారు. పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇప్పించాలని వినతిలో కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో అర్హులైన వారిని గుర్తించి పథకాలు అందేలా చూస్తానని చెప్పటం జరిగినది.సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బోళ్ళ.రామస్వామి, నాయకులు. వేల్పుల ధనరాజ్. చెరుకూరి నరసయ్య, సావిత్రి, బొమ్మల కృష్ణ, నాగవల్లి సుధాకర్, తురక మల్లేష్, చింతల హనుమంతు, ఆకుల రామకృష్ణ, పెద్దమ్మ రాయుడు. పెద్దమ్మ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ వైద్యానికి ఆర్థికసాయం



**కారేపల్లి ఫిబ్రవరి 9, మహా:** కారేపల్లికి చెందినఆటో డ్రైవర్ ఎస్‌కె.షఫీ వైద్యం తోటి ఆటో యూనియన్ ఆదివారం ఆర్థిక సాయం అందించింది. షఫీకి గుండె ఆపరేషన్ జరిగింది. ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో ఆటోయూనియన్ ఆధ్వర్యంలో రూ.11 వేలను షఫీకి అందజేశారు. త్వరగా కోలుకోవాలని యూనియన్ నాయకులు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాగవెల్లి ప్రభాకర్, సైదులు, దంతాల వెంకట్, చింతల శ్రీను, జయం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం



**కూసుమంచి, ఫిబ్రవరి 9మహా:** ఐదు దశాబ్దాల క్రితం సావాసం.. నాలుగు దశాబ్దాల క్రితం వీడిన స్నేహం.. మళ్ళీ ఒక గూటికి చేరింది.. చదువు చెప్పిన గురువుల సమక్షంలో చదువుల బడికి చేరిన దోస్తులందరూ అనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. గురువుల బోధన..స్నేహితుల చదువుల పోరు..సందడి చేసిన తీరు.. గుర్తు చేసుకున్నారు..నాటి విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులందరు..మళ్ళీ బాల్యంలోకి ప్రయాణం చేశారు.. గత స్మృతులను తలుసుకున్నారు..అనంతరం కన్నీటితో తడిసిన హృదయంతో వీడ్కోలు చెప్పుకున్నారు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామంలో 1984–85 సంవత్సరంలో పదో తరగతిలో చదివిన 33మంది విద్యార్థులు నాలుగు దశాబ్దాల విరామం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. హైదరాబాద్, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట, ఇతర రాష్ట్రాలలో జీవనం సాగిస్తున్న పూర్వ విద్యార్థులు ఆదివారం వంటి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ఈ విద్యార్థుల హృదయాలు మళ్ళీ బాల్యం వైపు పయనించాయి. పాఠశాల ప్రాంగణంలో అడుగుపెట్టగానే నాలుగు దశాబ్దాల కిందటి జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు మెదిలాయి. గడియారం ఒక్కసారిగా గతాన్ని తట్టి లేపినట్లు, నాటి రోజులు మళ్లీ జీవం పోసుకున్నట్లుగా అనిపించింది. గురువులు శ్రీరాములు, కోటేశ్వరరావు, పద్మతులసి కలిసిన మధురక్షణాలను గుర్తు చేసుకున్నారు.